ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. H 543

ఉదయం ★★ TELEPHONS 4343

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
	రు.పై	రు.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45 00	60 00

సర్క్యులేషన్ మేనేజర్.

ఆంధ్రజ్యోతి, పో. బా నెం. 334 విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 121390

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారం తప్పక చదవండి
★
పేజీలు : 64 వెల : 40 పైసలు

సంపుటి 10 :: సంచిక 194 | విజయవాడ, జనవరి 17, 1970 శనివారం | 6 పేజీలు :: 12 పైసలు

నాగార్జునసాగర్ ఎడమకాల్వ ముక్త్యాలబ్రాంచి ప్రారంభోత్సవం

నల్గొండ, కృష్ణాజిల్లాలలో 123 వేల ఎకరాల సాగుబడికి అవకాశం

కోదాడ సమీపంలో జరిగిన ఉత్సవానికి వేలాది హాజరు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక విలేకరి) కోదాడ, జనవరి 16—

నాగార్జునసాగర్ ఎడమకాలవ ముక్త్యాల బ్రాంచికి రాష్ట్ర రెవిన్యూ శాఖమంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి నేడు నీరు విడుదల చేశారు.

ఈ బ్రాంచి కాలవ క్రింద 1.23 లక్షల ఎకరాలు సాగుఅవుతుంది.

కోదాడకు 12 మైళ్ళ దూరంలో మునగాలకు సమీపంలో బరిగేగుడావద్ద ఏర్పాటు చేసిన ఈ ఉత్సవానికి, చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది జనులు హాజరయ్యారు నాగార్జునసాగర్ ఆనకట్టకు ఇది 74 మైళ్ళ దూరంలో వుంది.

ఇందువల్ల నల్గొండ జిల్లాలో వి హుజూర్‌నగర్ తాలూకాకు చెందిన 65 గ్రామాలకు కృష్ణాజిల్లాలో వి నందిగామ తాలూకాలో అదే గ్రామాలకు ఇరిగేషన్‌కు నీటివస్తుంది అవుతుంది మరి 60 వేల ఎకరాలకు ఈ సంవత్సరం జూన్ నెలలో నీరు అందుతుంది

ఈ ఉత్సవసభకు రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి అధ్యక్షత వహించారు.

రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీ ఎ. వాసుదేవరావు, జిల్లా కలెక్టర్ శ్రీ గ్రోవర్, జిల్లా పరిషత్ అధ్యక్షుడు, చీఫ్ ఇంజనీర్లు మోహరించిన్ ఇంజనీర్ శ్రీ ఎం గోపాలరావు. ఇతర ఉన్నతాధికారులు ఈ ఉత్సవానికి హాజరయ్యారు.

ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ సిద్ధారెడ్డి అస్వస్థులుగా వుండటంవల్ల రెవిన్యూశాఖ మంత్రి ఈ కార్యక్రమం నిర్వహించారు.

సింహళ పర్యటన సందర్భంలో రాష్ట్రపతి వి. వి. గిరికి జాఫ్నా పురపాలక సంఘం పౌర సన్మానం చేసినప్పుడు ఆయనకు మేయర్ శ్రీ నాగరాజు సన్మానపత్రం సమర్పించినప్పటి చిత్రం

బీహార్‌లో సంయుక్త విధాయక దళం ఏర్పాటు

ప్రతిపక్షం కాంగ్రెసు కృషిచేస్తున్నట్టు ప్రదేశ్ కమిటీ కార్యదర్శి వెల్లడి

హజారిబాగ్, జనవరి 16—

బీహార్‌లో ఎస్ ఎస్. పి., ప్రతిపక్ష కాంగ్రెసు జనసంఘం, శోషిత్‌దళ్, జార్ఖండ్, లోకతాంత్రిక్ కాంగ్రెసు వంటి పార్టీలతో సంయుక్త విధాయక్ దళ్‌ను ఏర్పాటుచేయడానికి కృషి జరుగుతున్నది.

ప్రతిపక్ష కాంగ్రెసు బీహార్ కమిటీ కార్యదర్శి శ్రీ అంబికా శరణ్‌సింగ్ ఈ విషయం విన్న ఇక్కడ వెల్లడించారు

ఈ విషయం ప్రతిపక్ష కాంగ్రెసు నాయకులు ఇప్పటి కన్నుడే ఎస్. ఎస్. పి నాయకులతో చర్చించారని ఆయన అన్నారు.

బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు (ప్రతిపక్షం) అధ్యక్షుడు శ్రీ కె పి సహాయ్ మాట్లాడుతూ సంయుక్త విధాయక్ దళ్‌ను ఏర్పాటు చేసిన తరువాత అధికారపక్షం కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ నాయకుడు శ్రీ దరోగ ప్రసాద్‌రాయ్‌ని 15 మందికి మించి సమర్థించరని అన్నారు.

ప్రస్తుతం శ్రీ రాయ్‌ని 72 మంది కాంగ్రెసు శాసనసభ్యులు సమర్థిస్తున్నట్టు చెప్పబడుతున్నది.

ప్రధాని, ఆమె అనుచరుల తర్కం వలన దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదం వచ్చిందని అందుచేత సంయుక్త విధాయక్ దళ్‌ను ఏర్పాటు చేయాలని తాము కృషిచేస్తున్నామని ఆయన అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

జనవరి 21 వ తేదీన విజయవాడలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16—ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం సమావేశం జనవరి 21 వ తేదీన విజయవాడలో జరగనున్నట్టు నే డిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు.

ఈ కార్యవర్గాన్ని నియమించే అధికారాన్ని కొత్తగా అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ వి. వి. గుడిమూర్తికి అప్పగించారు. ఆయన ఇంకా కార్యవర్గాన్ని నియమించలేదు.

కార్యవర్గ సమావేశం తర్వాత విజయవాడలో కాంగ్రెసు కార్యకర్తల సదస్సు కూడా జరుగుతుంది.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గుడిమూర్తి జనవరి 19 వ తేదీన నెల్లూరులో కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తారు. ఆ మరుసటి రోజు గుంటూరులో జరగనున్న కాంగ్రెసు కార్యకర్తల సదస్సులో కూడా ఆయన ప్రసంగిస్తారు.

హరియానా బంద్

పెక్కుపట్టణాలలో దుకాణాలు, విద్యాసంస్థలు మూసివేత

చండీఘర్, జనవరి 16—

చండీఘర్‌ను హర్యానాలో విలీనం చేయాలని కోరుతూ నేడు మొత్తం హర్యానాలో బంద్ ప్రారంభమయింది. హర్యానా నుంచి వెడుతున్న గ్రాండ్‌ట్రంక్ రోడ్డుపై రాకపోకలకు కొన్ని చోట్ల మాత్రమే అవరోధం కలిగినట్టు ఇక్కడకు అందిన వార్తల ద్వారా తెలియవచ్చింది.

కొద్దిసేపు కొన్ని వాహనాలను విడుపుదల చేశారని ఆ వార్తలవల్ల తెలియవచ్చింది

గొహానా-రోహ్‌టక్ లైనులో మర్కాలి వద్ద ఒక ప్యాసెంజరు రైలును కొద్దిసేపు విడుపుదల చేశారు. తరువాత ప్యాసెంజరు రైలును అనుమతించారు.

పెక్కు పట్టణాలలో దుకాణాలను, జాతీయ సంస్థలను మూసివేశారు.

ప్రభుత్వ కార్యాలయాలు మామూలుగా పని చేస్తున్నాయి హర్యానా కార్యపరిషత్ సంఘం అధ్యక్షుడు బంద్ జరుగుతున్నది.

హర్యానాలో పెక్కు విద్యాసంస్థలను కూడా నేడు మూసివేశారు. ముఖ్యమైన పట్టణాలలో బస్సు సర్వీసులు అంతరాయం కలుగలేదు.

హర్యానాలో బంద్ ప్రశాంతంగా జరిగినట్టు రాష్ట్రానికి వార్తలందాయి

జిల్లా ముఖ్య పట్టణాలలో ఊరేగింపులు జరిగాయి. చండీఘర్‌ను హర్యానాకు వీలీనం చేయాలని కోరుతూ ప్రదర్శనలు జరిపారు.

సంకాబాద్‌లో మిగిలివున్న హిందీభాష మాట్లాడే ప్రాంతాలనుకూడా హర్యానాలో కలపాలని ప్రదర్శకులు నినాదాలు చేశారు.

చెప్పుకున్నదుగా రెళ్ళను విడుపుదల చేసినట్టు కూడా వార్తలందాయి,

అనర్థకులు ముందుజాగ్రత్త దళాలను కట్టుదిట్టంగా గైకొన్నారు.

ముఖ్యమంత్రి ఢిల్లీ పయనం

హైదరాబాద్, జనవరి 16— ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రేపు విమానంలో ఢిల్లీ వెడతారు ఆయన జనవరి 19 తేదీన మద్రాసు చేరుకుంటారు. ఆయన అదే రోజు నెల్లూరులో జరగనున్న బహిరంగసభలో ప్రసంగిస్తారు.

తిరిగి ఆయన గుంటూరు వెడతారు ఆ మరుసటి రోజు గుంటూరు బహిరంగ సభలో ఆయన ఉపన్యసిస్తారు జనవరి 21వ తేదీన విజయవాడ వెళ్ళి అదే రోజు సాయంత్రం జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

అచ్యుతమీనన్ ప్రభుత్వానికి శాసన సభలో తొలి విజయం

కేరళ గవర్నరు ప్రసంగానికి మార్క్సిస్టులు తెచ్చిన సవరణ 18 ఓట్లతేడాతో త్రోసివేత

తిరువేంద్రం జనవరి 16—

మార్క్సిస్టులు తెచ్చిన సవరణలను 73-55 ఓట్లతో త్రోసివుచ్చి, గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని కేరళ శాసనసభ నేడు ఆమోదించింది.

ఓటింగ్ వివరాలను స్పీకర్ ప్రకటించగానే అధికారపక్ష సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

రెండు కాంగ్రెస్ గ్రూపులు ప్రభుత్వాన్ని బలపర్చాయి.

కర్నాటక సమితికి చెందిన శ్రీ కుమ కుంయ్యా శ్రీ మహాలింగ భాండారి కేరళ కర్షకపార్టీ సభ్యుడు శ్రీ ఎం. ఎం ధామస్, ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ సి మొరెస్, శ్రీ ఎస్. ఎస్. విశ్వనాథ్, శ్రీ మజ్జంగల్ మణి, శ్రీ ఎం. కె. ఆర్జి సవరణకు వ్యతిరేకంగా ఓటు చేశారు

మార్క్సిస్టు పార్టీ సభ్యులు నలుగురు ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ పి వెంగడన్ సవరణకు అనుకూలంగా ఓటు చేశారు.

స్వతంత్ర సభ్యులు 11 మంది అధికార సభ్యులలోను ముగ్గురు సభ్యులు శ్రీ ఎస్. పి లూయిస్ (నామినేటెడ్), శ్రీ కె కె అన్నన్, శ్రీ కె పి అబు. గోపాలన్ (శ్రీనివాసపురం) సభకు హాజరుకాలేదు

వెంటనే ధన్యవాదాలు భారీ పున్నాయి

ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని మాజీ మంత్రి, ఇండియన్ సోషలిస్టుపార్టీ సభ్యుడు అయిన శ్రీ వి. ఆర్. కృష్ణయ్య ప్రతిపాదించారు.

సభ సోమవారానికి వాయిదా పడినప్పుడు కొంతమంది మార్క్సిస్టు సభ్యులు 'సిగ్గు సిగ్గు' అని కేకలు వేశారు

గవర్నరు ప్రసంగంపై మూడు రోజులపాటు చర్చ జరిగిన అనంతరం శ్రీ నంబూద్రిపాద్ ప్రతిపాదించిన సవరణలో ప్రస్తుత మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసిన వారులు సభలో మైనారిటీ గలవని, అందువల్ల ఈవిధిసిత్తులో మంత్రివర్గం ప్రసంగ నిర్మాణం చేసిన కొద్ది రోజులలో తాను సభకు సమాధానం ఇస్తానని ఉండవలసిందని వాదించారు.

ఈ సందర్భంలో సభకు ప్రొరోగ్ చెయడం అక్రమమని, మంత్రివర్గానికి అగౌరవం వ్యక్తపరిచినట్టే ఉద్దేశంతో చేసినవి తాతా ఉపయోగపడింపారు

(మిగతా 4 వ పేజీలో)

ది ఏ. ఎం. పి. అసోసియేషన్ ఆఫ్ ఇండియా
ఆంధ్రప్రదేశ్ బ్రాంచి • విజయవాడ-1
రాష్ట్ర ఆర్థిక సమావేశం: 1-2-70 ఆదివారం ఉ 10 గం.కు
విజయవాడ గాంధీనగరం ఫిలిహార్మోనిక్ హాలులో
గౌ॥ శ్రీ బి.ఎస్. మూర్తి (సెంట్రల్ హెల్త్ మినిస్టర్‌గారి ప్రారంభోపన్యాసం)
గౌ॥ శ్రీ మహమ్మద్ ఇబ్రహీం ఆలీ అన్సారీ (రాష్ట్ర హెల్త్ మినిస్టర్ అధ్యక్షత వహించగలరు)
డా॥ ఎ ఎర్రప్పరెడ్డి, ప్రెసిడెంట — డా॥ ఆర్ సంపూర్ణం, జనరల్ సెక్రటరీ

కోదాడ సమీపంలో జరిగిన ఉత్సవానికి వేలాది హాజరు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక విలేకరి) కోదాడ, జనవరి 16—

నాగార్జునసాగర్ ఎడమకాలవ ముక్త్యాల బ్రాంచికి రాష్ట్ర రెవిన్యూ శాఖమంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి నేడు నీరు విడుదల చేశారు.

ఈ బ్రాంచి కాలవ క్రింద 1.23 లక్షల ఎకరాలు సాగుఅవుతుంది.

కోదాడకు 12 మైళ్ళ దూరంలో మునగాలకు సమీపంలో బరిగేగుడావద్ద ఏర్పాటు చేసిన ఈ ఉత్సవానికి, చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది జనులు హాజరయ్యారు నాగార్జునసాగర్ ఆనకట్టకు ఇది 74 మైళ్ళ దూరంలో వుంది.

ఇందువల్ల నల్గొండ జిల్లాలో వి హుజూర్‌నగర్ తాలూకాకు చెందిన 65 గ్రామాలకు కృష్ణాజిల్లాలో వి నందిగామ తాలూకాలో అదే గ్రామాలకు ఇరిగేషన్‌కు నీటివస్తుంది అవుతుంది మరి 60 వేల ఎకరాలకు ఈ సంవత్సరం జూన్ నెలలో నీరు అందుతుంది

ఈ ఉత్సవసభకు రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి అధ్యక్షత వహించారు.

రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీ ఎ. వాసుదేవరావు, జిల్లా కలెక్టర్ శ్రీ గ్రోవర్, జిల్లా పరిషత్ అధ్యక్షుడు, చీఫ్ ఇంజనీర్లు మోహరించిన్ ఇంజనీర్ శ్రీ ఎం గోపాలరావు. ఇతర ఉన్నతాధికారులు ఈ ఉత్సవానికి హాజరయ్యారు.

ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ సిద్ధారెడ్డి అస్వస్థులుగా వుండటంవల్ల రెవిన్యూశాఖ మంత్రి ఈ కార్యక్రమం నిర్వహించారు.

నెవిన్ - ఇందిర చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 16 — ప్రస్తుతం ఇండియాను సందర్శిస్తున్న బర్మీస్ ప్రతినిధి వర్గానికి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన భారత ప్రతినిధి వర్గానికి మధ్య నే డిక్కడ రాష్ట్రపతి భవన్‌లో తొలి దఫా చర్చలు ప్రారంభమయినాయి

బర్మీస్ ప్రతినిధివర్గానికి విదేశ మంత్రి అధ్యక్షుడు జనరల్ నెవిన్ నాయకత్వం వహిస్తున్నారు.

భారత ప్రతినిధివర్గం విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ దినేష్‌సింగ్ కూడా వున్నారు.

జనరల్ నెవిన్ నిన్న ఇక్కడ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరితో, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో, విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ దినేష్‌సింగ్‌తో ఇష్టాగోష్ఠి పూర్వకమైన చర్చలు జరిపారు.

"కమ్యూనిజం వైపుకు నెమ్మదిగా పయనం" — ప్రధాని విధానాలపై శ్రీ నిజలింగప్ప విమర్శ

ప్రజాస్వామ్య సూత్రాలకు ఆమె విఘాతం కలిగిస్తున్నట్టు ధార్వార్ బహిరంగసభలో ప్రసంగిస్తూ నిశిత విమర్శ

ధార్వార్, జనవరి 16—

అధికార పక్షం కాంగ్రెస్ అనుసరిస్తున్న "ప్రజాస్వామ్య విరుద్ధ విధానాలు", "ప్రధాన మంత్రి ఆధిక్యత", దేశం ప్రమాదకరమైన "కమ్యూనిజం వైపుకు నెమ్మదిగా పయనిస్తున్న" దనడానికి సూచనలని ప్రతిపక్షం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప గతరాత్రి ఇక్కడ చెప్పారు

తాలూకా కాంగ్రెసు కమిటీ ఏర్పాటు చేసిన పెద్ద బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ నిజలింగప్ప ఈ హెచ్చరిక చేశారు

రాష్ట్రపతి ఎన్నికల సందర్భంలో ప్రదానంగా బయటపడిన డి ఎం.కె. ముస్లిం లీగ్, మతతత్వ వాదులు కమ్యూనిస్టు నియంతృత్వ సిద్ధాంతాలలో నమ్మకం కలిగినవారేనని అయన చెప్పారు.

రాష్ట్రాంగాంధీ హామీఇచ్చిన ప్రాథమిక హక్కులనుంచి ప్రయివేట్ ఆస్తి హక్కును తొలగించాలన్న అధికారపక్ష కాంగ్రెస్ ప్రతిపాదనను అయన విమర్శించి, దేశం కమ్యూనిజం వైపుకు నయిస్తున్న దన్న వాస్తవాన్ని ఇది బయటపడుతున్నదని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

కాంగ్రెసు చీలికలను దారితీసిన కారణాలను వివరిస్తూ, దేశం కోసం గొప్ప త్యాగాలు చేసిన వృద్ధ నాయకత్వాన్ని కాంగ్రెసునుంచి వెళ్ళగొట్ట, తన ఆధిక్యతను ఏర్పాటుచేసుకోవాలని శ్రీమతి గాంధి కోరుకున్నారని అయన చెప్పారు.

ధ్యాంబలను ఆధిక్యం చేసినందుకు శ్రీమతి గాంధి తన చేతి తాను తట్టుకోవలసిన ఎవిలేదని, అదేమీ కొత్త అభిప్రాయం కాదని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కొన్ని సంస్థలను ఆధీనం చేయాలని ప్రయత్నించడం జరిగిందని, అ నిర్ణయాన్ని అనుసరించి రైల్వేలు ఇన్సూరెన్స్ సంస్థలు, రోడ్డురవాణా జాతీయం చేయడం జరిగిందని అధ్యక్షుడు చెప్పారు.

పేదరికం, అజ్ఞానం పేదరికంనుంచి ప్రజలను పోషించేమార్గమే రక్షించగలదని ఎత్తిచూపారు. అధికారపక్షం కాంగ్రెస్‌వల్ల పోషకులకు, ప్రజాస్వామ్యానికి ప్రమాదం వస్తుందని వాటిని రక్షించడానికి కేంద్రంలో వున్న మంత్రివర్గాన్ని కూలద్రోయడమే మార్గమని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

పోషణం మినహా ఇతర ఇతరాలను గట్టిగా వ్యతిరేకించడం లక్ష్యంగా పెట్టుకున్న ప్రతిపక్షం కాంగ్రెసును బలపర్చవలసిందని శ్రీ నిజలింగప్ప ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఫ్యాక్టరీలలో, తోటలలో పనిచేసే కార్మికులను గ్రామాలకు వెళ్ళిపోయేటట్టు చేయడం జరిగిందని ప్రతిపాదించిన బిల్లు జనవరి 10 తేదీన గజెట్టులో ప్రకటించినట్టు తెలుసుకోగలం వార్త.

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16— రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశం ఫిబ్రవరి 11వ తేదీన ప్రారంభమౌతుంది.

"సోషలిస్టుల ఐక్యత"

జార్జి ఫెర్నాండెజ్ సూచన

న్యూఢిల్లీ, జనవరి 16— సోషలిస్టుల సమైక్యతకు ఎస్ ఎస్. పి. సూచించిన ప్రతిపాదనలను వివరిస్తూ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ప్రజా సోషలిస్టుపార్టీ చైర్మన్ శ్రీ ఎస్. జి గోరేకి ఒక లేఖ వ్రాశారు.

అంతర్జాతీయ శాంతి సదవగాహనల అభివృద్ధి

వినోదయాత్రల లక్ష్యాలలో ఒకటని అమెరికా రాయబారి కెన్నెత్ బి. కీటింగ్ వివరణ

జంటనగరాలలో విలాస యాత్రావారోత్సవాల ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 15—

విలాస యాత్రలు అంతర్జాతీయ సదవగాహనకు మిక్కిలి తోడ్పడతాయని అమెరికన్ రాయబారి కెన్నెత్ బి కీటింగ్ ఇక్కడ పేర్కొన్నారు

నేడు అదా విమానం తిరుగుచుంటే విలాస యాత్రలవల్ల అంతర్జాతీయ సదవగాహన, సహకారాలకు అవకాశమైన ప్రదేశాలు దాటి వెళుతున్నట్టుగా అయన అన్నారు

నేటి సామాన్యత ఇక్కడ పెరిగి గొప్పవారు విలాస యాత్రా వారోత్సవాలను ఆయన ప్రారంభించారు.

కొన్ని దేశాలకు విలాసయాత్రా అవకాశాలు వలసే విధిగా మారకపోవడం విచారంగా అనిపిస్తున్నదని అయన అన్నారు

అంతేకాక దివిలకు స్థావిడులకు హోటల్స్, రెస్టారెంట్స్, దుకాణాలు, ఇతర విలాస యాత్రా కేంద్రాలలో ఉద్యోగాలు లభిస్తాయి మొత్తం సగటు ఆదాయాలు పెరిగి, పర్యాటకులు తగ్గినా నేటి విదేశ విలాస యాత్రలవల్ల సంఖ్య విపరీతంగా పెరుగుతుందనడంలో ఎటి వంటివారు తేడా అటువంటి బ్రహ్మాండ ప్రయోజనాలు ఆంధ్ర ప్రదేశ్ కూడా అమితంగా కృషి చేస్తున్నదని అయన అన్నారు.

ఇప్పటికాలో ఈనాడు ఎవిమిది వేల మంది భారతీయ విద్యార్థులు చదువుకొంటున్నారని అక్కడి భారతీయులలో వాయిగు పెరుగుతుందని భారతీయులు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. అదే సందర్భంగా ఎదుటవారు అమ్మకపైన పూర్వపు కృషిలతో, స్నేహపూరితమైన ప్రజలతో సంబంధం నలుమూలల నుంచి అసంఖ్యాకమైన యాత్రికులు అక్కడ వచ్చుచున్నారు అని అయన అన్నారు.

ప్రస్తుతం ఏటా రెండు లక్షల మంది విదేశీయులు మాత్రమే భారతదేశం సందర్శిస్తున్నారు. అయితే త్వరలో విమాన సౌకర్యాలు పెరిగి, విమాన చార్జీలు తగ్గినా నాటి విదేశ విలాస యాత్రికుల సంఖ్య విపరీతంగా పెరుగుతుందనడంలో ఎటి వంటివారు తేడా అటువంటి బ్రహ్మాండ ప్రయోజనాలు ఆంధ్ర ప్రదేశ్ కూడా అమితంగా కృషి చేస్తున్నదని అయన అన్నారు.

ఇప్పటికాలో ఈనాడు ఎవిమిది వేల మంది భారతీయ విద్యార్థులు చదువుకొంటున్నారని అక్కడి భారతీయులలో వాయిగు పెరుగుతుందని భారతీయులు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. అదే సందర్భంగా ఎదుటవారు

(మిగతా 4 వ పేజీలో)



1970 జనవరి 17 శనివారం
శ్రీప్రమాదీచ సంవత్సర పుష్య శుద్ధ దశమి
దశమి: ఉ॥ 7–59 కృత్తిక రా॥ 9–18
వర్జ్యం: ఉ॥ 8–27 నుండి 10–00 వరకు

1970 జనవరి 18 ఆదివారం
శ్రీప్రమాదీచ సంవత్సర పుష్య శుద్ధ ఏకాదశి
ఏకాదశి ఉ॥ 8–25 రోహిణి: రా॥ 11–27
వర్జ్యం: సా॥ 2–44 నుండి 4–28 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

బీహార్ సమస్య

బీహార్‌లో మంత్రివర్గ నిర్మాణ ప్రయత్నాలు కొన్ని కొత్త సమస్యలకు దారితీస్తున్నట్టు కానవస్తున్నది. మంత్రివర్గ నిర్మాణానికి తమకు మాత్రమే మెజారిటీ, అవకాశాలు కలవంటూ ఇంతవరకు పాత కాంగ్రెసు, కొత్త కాంగ్రెసు, ఎస్.ఎస్.పి. ముందుకు వచ్చాయి. ఈ మూడు పార్టీలు కూడా ఈ సమస్యను తమ రాజకీయ చదరంగంలో ఒక పాచికగానే పరిగణిస్తున్నాయిగాని, రాష్ట్ర సంక్షేమం విషయంగాని, ప్రజాశ్రేయస్సు విషయంగాని ఏ పార్టీ పట్టించుకున్నట్టు కనిపించదు.

318 మంది సభ్యులుగల బీహార్ అసెంబ్లీలో తమకు 114 మంది సభ్యుల తోడ్పాటు కలదంటూ పాత కాంగ్రెసు నాయకుడు సర్దార్ హరిహరసింగ్ కిందటి నెలలో మంత్రివర్గ నిర్మాణానికి ప్రయత్నించినప్పుడు ఆయనకు ఆ అవకాశం లభించకుండా చేయడానికి కొత్త కాంగ్రెసు చేయవలసినదంతా చేసింది. మంత్రివర్గ నిర్మాణానికి ఆయనకు అప్పట్లో అవకాశం లభించలేదు కూడా.

కాంగ్రెసు రెండుగా చీలిపోయిన తరువాత పరిస్థితి మరింత అగమ్యగోచరంగా తయారైంది. రెండు కాంగ్రెసులు తమకే మెజారిటీ సభ్యుల తోడ్పాటు కలదని, తమనే మంత్రివర్గ నిర్మాణానికి ఆహ్వానించాలని కోరుతున్నాయి. ఈ రెండింటిలో ఎవరికి మెజారిటీ కలదో తేల్చడం గవర్నర్ కనుంగోకు కష్టసాధ్యమైన పనే. కొందరు రెండు పార్టీలకు తమ తోడ్పాటును ప్రకటించడమే ఇందుకు కారణం. రెండు కాంగ్రెసులు కూడా రెండవదాన్ని అధికారంలోకి రాకుండా చేయాలని తాపత్రయపడుతున్నాయి.

ఇది యిలా వుండగా, అసెంబ్లీలో తమకే మెజారిటీ సభ్యుల సహకార కలదని, అందువల్ల తమనే మంత్రివర్గ నిర్మాణానికి ఆహ్వానించాలంటూ ఎస్ ఎస్ పి. రంగంలోకి దిగింది. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో తమ పార్టీ వున్న కీలమైన స్థానాన్ని, అక్కడ గుప్తా మంత్రివర్గానికి అధికార కాంగ్రెసు నుంచి ఏర్పడిన ప్రమాదాన్ని ఎస్. ఎస్ పి. తిరుగులేని పాచికగా ఉపయోగిస్తున్నది. బీహార్‌లో ఏర్పడే మిశ్రమ మంత్రివర్గానికి తాము నాయకత్వం వహించడానికి పాత కాంగ్రెసు అంగీకరిస్తేనే యు పి లో గుప్తా ప్రభుత్వాన్ని సమర్థించగలమని ఎస్ ఎస్ పి. పేచీపెడుతున్నది. యు పి లో గుప్తా ప్రభుత్వానికి ఎస్ ఎస్ పి. సమర్థన అవసరమైనందువల్ల దాని షరతుకు పాత కాంగ్రెసు లొంగి వస్తే కానవస్తున్నది. అందువల్లనే, మంత్రివర్గ నిర్మాణంలో తమకు పాత కాంగ్రెసు తోడ్పాటు వున్నదని ఎస్.ఎస్ పి. నాయకులు చేస్తున్న ప్రకటనలను పాత కాంగ్రెసు ఖండించడం లేదు; ధ్రువపరచడం లేదు కూడా

ఏమైనా, శోషిత్‌దళ్, హుల్‌జార్ఖండ్, జార్ఖండ్ పార్టీలు పాత కాంగ్రెసుకు తమ తోడ్పాటును ఉపసంహరించుకున్నందువల్ల అది బీహార్‌లో ఇప్పుడు మంత్రివర్గ నిర్మాణాన్ని చేయలేనే భావించాలి ఈ పరిస్థితులలో బీహార్‌లో ఎస్.ఎస్.పి నాయకత్వాన మంత్రివర్గం ఏర్పడే అవకాశాలే హెచ్చుగా కానవస్తున్నాయి

అయితే, "ఆదిలోనే హంసపాదు" అన్నట్టు ప్రారంభంలోనే ఇన్ని అనుమానాలతోను, మెలికలతోను, షరతులతోను మంత్రివర్గ నిర్మాణం జరిగితే, అది ఎంత కాలం అధికారంలో వుండగలదో చెప్పడం కష్టం. పైగా, ఎస్ ఎస్ పి తో మిగిలిన పార్టీలు పొసగడం కష్టమని గతంలో బీహార్, యు పి లలో ఏర్పడిన మిశ్రమ ప్రభుత్వాల చరిత్ర స్పష్టం చేస్తున్నది

బీహార్‌లో తుదకు ఏ పార్టీ నాయకత్వాన మంత్రివర్గం ఏర్పడినా, మిశ్రమ ప్రభుత్వంలోని పార్టీలు రాష్ట్ర శ్రేయస్సు దృష్టితోకాక సరకుచిత పాక్షిక ప్రయోజనాల దృష్టితో వ్యవహరిస్తే కొత్తమంత్రివర్గం బ్రతుకు మూన్నాళ్ళ ముచ్చటే కాగలదు.

నేడు భారతదేశం రాజకీయంగా ఒక సంధియుగంలో వున్నది. 1967 జనవరి ఎన్నికల తర్వాత ఏర్పడిన ఈ నూతన పరిస్థితిలో కొన్ని రాష్ట్రాలలో ఏ పార్టీకి సంపూర్ణమైన మెజారిటీ లభించడం లేదు ఎన్నిసార్లు ఎన్నికలు జరిగినా, ఈ పరిస్థితే పునరావృతమౌతున్నది. అందువల్ల, అన్ని పార్టీలు కూడా ఈ వాస్తవ విషయాన్ని గుర్తించాలి. ఈ సంధియుగంలో మిశ్రమ ప్రభుత్వాలు అనివార్యమన్న విషయాన్ని అంగీకరించాలి. మిశ్రమ ప్రభుత్వాల నిర్వహణకు, మనుగడకు సిద్ధాంత మౌఢ్యం కాక, ఇచ్చిపుచ్చుకునే ధోరణి అవసరమని గుర్తించాలి.

ఈ నగ్నసత్యాన్ని అవి గుర్తించకపోతే, చీటికీ మాటికీ రాష్ట్రాలలో మధ్యంతరపు ఎన్నికలో, లేకపోతే ఏ పార్టీ మంత్రివర్గ నిర్మాణం చేయలేని స్థితిలో అసెంబ్లీని సస్పెండ్ చేసి, గవర్నర్ పాలనను ఏర్పాటు చేయడమో తప్పనిసరి కాగలదు ఈ పరిస్థితి ఎంత తరచుగా ఏర్పడితే, ప్రజాస్వామ్యానికి పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం కూడా అంత అధికంగా, అంత త్వరగా విలుప్తం కావడం తథ్యం

గంగానగర్ జిల్లాలో కాల్పులపై వాయిదా తీర్మానానికి అనుమతి

రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం

జైపూర్, జనవరి 16— గంగానగర్ జిల్లా సంగారియా, భదాంలో మొన్న ఏడవ తేదీన జరిపిన పోలీసు కాల్పులను గురించి చర్చించడానికి ప్రతిపక్షం నేడు రాజస్థాన్ అసెంబ్లీలో ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ శ్రీ ఎస్ ఎన్. అద్వాన్ అనుమతించారు.

చుట్టు పక్కల మొన్న 13 వ తేదీన జరిగిన పోలీసు కాల్పులను గురించి ప్రతిపాదించిన మరొక వాయిదా తీర్మానానికి స్పీకర్ అనుమతి నిరాకరించారు. ఈ కాల్పులపై మేజిస్టీరియల్ విచారణ జరుగుతున్నది.

చుట్టు కాల్పులపై ప్రకటన చేయవలసిందిగా హోం మంత్రిని స్పీకర్ ఆదేశించారు.

ప్రభుత్వం పక్షపాత వైఖరిపై తెలంగాణా మహాసభలో తీవ్రవిమర్శ

(ఆంధ్రజ్యోతి విలేకరి)

హైదరాబాద్ జనవరి 16— తెలంగాణా ప్రత్యేక మహాసభలో ఆంధ్ర వ్యతిరేక దోరణులు సుస్పష్టంగా కనిపించడమే కాకుండా ఆంధ్ర వ్యతిరేక ఉద్యమానికి దారితీసే పద్ధతులు వినిపించాయి

ప్రత్యేక తెలంగాణా ఎందుకు కావాలి అన్న తీర్మానంపై ప్రసంగిస్తూ పలువురు దరూ దాదాపు ఆంధ్రులను గర్హిస్తూ, ఆంధ్రుల దోపిడీని విమర్శిస్తూ ఎక్కువగా ప్రసంగించారు. శ్రీ అంజయ్య మాట్లాడుతూ 'ఆంధ్రుల తెలుగు మనకు అర్థం కాదు ఏవో అమెరికా వాళ్ళు మాట్లాడుకుంటున్నట్టు ఉంటుంది' అన్నాడు.

మహాసభలో ప్రత్యేకంగా పాడిన పాటలు, ఆంధ్రులను కొరవులుగా చిత్రీకరణం, తెలంగాణా ప్రజలను ఆంధ్రులు దోచుకుంటున్నారనడం, ఆంధ్రుల పీడనకు రాష్ట్ర తెలంగాణా ప్రజలు— అంటూ కొనసాగినవి.

దసరాలోగా ఎక్కడ మొదట నివాటిద్వారా తెలంగాణా రాష్ట్ర ప్రదానానికి ఉద్యమం తలపెట్టిన కార్యక్రమం ప్రదానానికి ప్రభుత్వ అనుమతి కోసం పోలీసు కమిషనరును కోరగా, విచారించకోలుగా తిప్పించుకున్నారు. అయితే, లాఠీ టిక్కెట్లు మరియాదర విషయాలను ప్రకటించకపోవడం ప్రదానం చేయడానికి ప్రభుత్వం అనుమతి నిచ్చింది. దీన్నిబట్టి ప్రభుత్వానికి తెలంగాణా ప్రజల కోరికలపట్ల ఎంత చుప్పనాతనం వుందో తెలుస్తునే వుందికదా! ఏక్ దిన్ సర్కారా అంటివేయాలనే ప్రభుత్వం వైఖరి గోచరిస్తూనే వుందికదా! అని సభాముఖంగా. తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షులు డాక్టర్ చెన్నారెడ్డి ఎత్తిచూపారు.

వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్త ఎం ఎ, ఎం. ఎస్. పి కోర్సులలో తమిళాన్ని బోధన భాషగా ప్రవేశపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు మద్రాసు వార్త.

ఆంధ్రప్రదేశ్‌లోని దేవాలయాలు— వాటి శిల్పకళా వైదుష్యం

(ఆంధ్రప్రదేశ్‌లో యాత్రా వారోత్సవం జరుగుతున్న సందర్భంగా రాష్ట్రంలోని దేవాలయాల శిల్పకళా నైపుణ్యాన్ని వర్ణించే ఈ వ్యాసం ప్రచురించబడుతున్నది —ఎడిటర్.)

ఆంధ్రప్రదేశ్ చరిత్ర మహోజ్జ్వలమైనది. ప్రత్యేకతరామణీయకతకు ప్రత్యక్షమైన చారిత్రక శిల్ప కళాఖండాలకు, సుందర సమున్నతశిఖరాలకు, మనోహరమైన సరస్సులకు మా తమిళనాడు గొప్ప దేవాలయాలకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రసిద్ధి పొందింది గుడి గోపురాలు లేని ఊరంటూ వుండరాదని తెలుగులో ఒకవాడుకవుంది. ఆంధ్రప్రదేశ్‌లో చిన్నదికాని. పెద్దదికాని ప్రతిగ్రామంలో ఏదో ఒక గుడి వుంటుంది.

దైవభక్తి పరాయణులైన రాజులు వివిధ కాలాలలో వివిధ దేవుళ్ళ పేరిట అనేక దేవాలయాలు నిర్మించారు. ఆంధ్రప్రదేశ్‌లో నిర్మింపబడిన అతి ప్రాచీన దేవాలయాలు క్రీస్తుశకం రెండవ శతాబ్దానికి చెందినవని తెలుస్తున్నది. నాగార్జున కొండ ప్రత్యక్షాలలో ఇవి బయటపడినాయి. ఇక్కడ బయటపడిన శివాలయాలు దేవాలయ శిల్ప కళా ప్రగతి పరిశీలనకు చాలా ఉపకరిస్తాయి భారతదేశంలో ఇవి అతిప్రాచీనదేవాలయమై వుండవచ్చునని తెలుస్తున్నది ఆశోకుని మనుమడంతరం దక్షిణ భారతదేశం ఆంధ్రుడైన స్థానిక పాలకుడు హ నగతమైంది వీరు బౌద్ధ మతావలంబకులు. వీరు దేవాలయాలు బౌద్ధ ఆరామాలు నిర్మించి వాటిని నిర్మించి మత సంబంధమైన శిల్పకళను ప్రవేశపెట్టారు. అయితే బ్రాహ్మణ ప్రభావితమైన హిందూ మత ప్రాబల్య కాలంలో దేవాలయ శిల్పకళ తిరుగెమ్మలలో గొప్పమార్పు వచ్చింది. ఈ ప్రాంతాన్ని పరిపాలించినశాతవాహనులు, ఇక్ష్వాకులు, దాసుమ్యులు, కాకతీయరాజులు దేవాలయాలు నిర్మించారు. 14, 15 శతాబ్దాల ఆంధ్రప్రదేశ్‌ను పరిపాలించిన విజయనగర రాజవంశీకులు ఏనాడన వద్దకులలో వున్న దేవాలయాలను కొనాడుతూ ఆ పద్ధతులలో క్రొత్తవాటిని నిర్మించడమేగాక అనేక కళ్యాణ మండపాలను వెయ్యి స్తంభాలవంటి మండపాలను నిర్మించారు. శిల్పకళా వైదుష్యానికి, సౌందర్యానికి విజయనగర రాజులనాటి శిల్పకళ ప్రసిద్ధి చెందింది.

ఆంధ్రప్రదేశ్ దేవాలయాలు అనేక దేవుళ్ళ పేరుతో వెలసి వున్నాయి. శివ స్వరూపులయిన శివుడు, విష్ణు, గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, భగవతి, పార్వతి, సూర్యదేవుళ్ళ పేరతో దేవాలయాలున్నాయి వీటికి పూజలు పునస్కారాలుజరుగుతున్నాయి జైన దేవాలయాలలో తీర్థంకరులవిగ్రహాలు కూడా పూజలు జరుగుతున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో అరసవెల్లి సూర్యభగవానుని దేవాలయం, అదిలాబాద్‌జిల్లా బాసర్‌లోని సరస్వతీదేవి దేవాలయం— ఇవిరెండు మన దేశంలోని దేవాలయాలలో అపూర్వమైనవి. సూర్యభగవానుడు, సరస్వతీదేవి దేవాలయాలు మరెక్కడా లేవు.

తిరుపతి

ఆంధ్రప్రదేశ్‌లోనేగాక యావద్భారతదేశంలో ప్రసిద్ధమైనది తిరుపతిలో వెంకటేశ్వర దేవాలయం. ఉత్తర హిందూదేశంలో బాలాజీ పేరుతో దక్షిణ భారతదేశంలో శ్రీనివాస పెరుమాళ్ పేరుతో ఈ దేవాలయం గొప్ప ప్రఖ్యాతి చెందింది. తిరుపతి రైల్వేస్టేషన్‌కు ఏడు మైళ్ళదూరంలో ఏడుకొండల మధ్య ఇది నెలకొనివుంది. ఇక్కడికి రోడ్డుమీద కూడా వెళ్ళవచ్చు తిరుమలలో ఏడు కొండలున్నాయి అందుకనే ఇక్కడ వెలసివున్న దేవునికి ఏడు కొండలవాడు అని పేరువచ్చింది. ప్రధాన దేవాలయం దక్షిణ భారత శిల్పకళకు ప్రతీక గర్భగుడిపైన ఉన్న విమాన గోపురం బంగారంతో కప్పబడివుంది. దీన్ని ఆనందనిలయం అంటారు. ఇక్కడ మూలవిగ్రహంలో శివవైష్ణవ లక్షణాలు వున్నాయి కనుకనే వైష్ణవులు, శైవులు ఈ విగ్రహాన్ని ఆరాధిస్తారు. శివాయ విష్ణు రూపాయ శివరూపాయ విష్ణవే అని వేదములు తెలుపుతున్నాయి. ఏ కాలంలో ఈ దేవాలయ నిర్మాణం జరిగిందో తెలియదు అయితే ఎల్లవులు, పోసుడు ముక్కుగు రాజులు దీన్ని పోషించారని శాసనాలవల్ల తెలుస్తున్నది శ్రీకృష్ణదేవరాయలు. ఆయన సతీమణులు కాంస్య విగ్రహాలు ఇక్కడ వున్నాయి దీన్ని బట్టి విజయనగర రాజులు కూడా ఈ దేవాలయాన్ని పోషించారని తెలుస్తున్నది.

శ్రీ వెంకటేశ్వర దేవాలయం అధ్వర్యాన వెంకటేశ్వర విశ్వవిద్యాలయంతో పాటు అనేక విద్యా సంస్థలు నడుస్తున్నాయి (బ్రహ్మోత్సవం, రథోత్సవం జరిగినప్పుడు భారతదేశం నలుమూలలనుంచి యాత్రికులు ఇక్కడికి వస్తారు. ఈ ఉత్సవాలు సాధారణంగా సెప్టెంబరు నెలలో జరుగుతాయి శ్రీ వెంకటేశ్వర దేవాలయం అపూర్వమైనది. దేశసమైక్యతకు ఇది చిహ్నం.

శ్రీశైలం

కర్నూలు కేంద్రంలో శ్రీశైల దేవాలయం ప్రముఖ తీర్థ యాత్రాకేంద్రం, ఇది శివాలయం. వృషభగిరి పర్వతంలో కృష్ణా నదికి దక్షిణ తీరాన వుంది. హిందువులు లొద్దులు కూడా ఇక్కడి శివలింగాన్ని అర్చిస్తారు.

ఎరుపు రేవు వాహనమైన నందీశ్వరుడు ఇక్కడ తపస్సు చేశాడని, అయన తపస్సుకు మెచ్చి పార్వతి పరమేశ్వరుడు మల్లికార్జున, భ్రమరాంబిక రూపాలలో ప్రత్యక్షమైనారని పురాణ-హాసంవల్ల తెలుస్తున్నది. భారతదేశంలో వెలసి వున్న ద్వాదశ జ్యోతిర్లింగాలలో శ్రీశైలం మల్లికార్జునస్వామి ఒకటి

శ్రీశైలం హైదరాబాద్ నుంచి కర్నూలుమీదుగా 247 మైళ్ళదూరంలో వుంది. కర్నూలు రైలు సేవను ఇక్కడికి 112 మైళ్ళదూరంలో వుంది. శ్రీశైలానికి బస్సు సర్వీసులున్నాయి

ఈ దేవాలయం పుట్టుకను గురించి ఒక ఇతిహాసం వాడుకలోవుంది. 16వ శతాబ్దానికి చెందిన శాసనంలో దీని ప్రసావన వుంది అ కథ ఇది. కృష్ణానదికి ఉత్తరంలో దుంధగుప్త అటణాన్ని పాలించే రాజుకు సంధ్రావతి అనే కుమార్తె వుంది, ఈ రాకుమార్తె అపురూప సౌందర్యవతి. అమె వరుడు భక్తురాలు. అమె కుటుంబంలో ఒక గొప్ప విపత్తు ఏర్పడిన కారణంగా నదికి దక్షిణంలోవున్న శ్రీశైలం అడవులకు వెళ్ళి తపస్సుచేయ నారంభించింది అమె తపస్సుకు ఒక ఎలుగుల కొమరిని, కొన్ని ఎలుగులు తన్ను మరేమి తిమురాని వెళ్ళలేదు ఒకరోజు తన మందిరాన్ని వదలి అవు ఒకటి పాలు ఇవ్వలేదు, అమె ఎలుగుల కొమరి ఇద్దరు ఒకరోజు అవు వెనుక పొంచివుండి అంతా గమనించడం మొదలు పెట్టారు. అ నల్లని అవు తన పొదుగులో నుంచి పాలధారను ఒక నల్లరాతిపైన జారిపించడం వీరు చూచారు. మరోజు రాత్రి పరమ శివుడు ఆ రాజకుమారైకలలో కనిపించి అమె చూచిన నల్లరాయి తన స్వరూపమేనని చెప్పాడు. ఆ రాయి చుట్టూరా ఒక దేవాలయం నిర్మించవలసిందని మరుసటి రోజు అమెకు చెప్పాడు

ఈ దేవాలయ శిల్పకళాసంపద ప్రత్యక్షమైనది, మల్లికార్జునస్వామి గర్భగుడి రాళ్ళతో నిర్మింపబడి వుంది దీనిముందు క్రీస్తు శకం 1404–1405 లో విజయనగర రాజు ముఖమండపం నిర్మించాడు. ఇందులో అందమైన విగ్రహాలు చెక్కిన స్థంభాలు, అర్చనీయమైన రాగుమూడి వున్నాయి. దేవాలయంలో పరమ శివుని కాంస్య విగ్రహం వుంది. దాన్ని పరమ పవిత్రమైనదిగా భక్తులు పూజిస్తారు.

ఈ విగ్రహం కళానైపుణ్యానికి మచ్చుతునక. దీన్ని దర్శించినంతమాత్రాన భక్తి కలుగుతుంది. జాంబవ శివుని రూపం ఈ విగ్రహం వుంది. వీర శైవులకు కూడా శ్రీశైలం చాలా ముఖ్యమైన కేంద్రం. భారీఎత్తున ఇక్కడ శివరాత్రి ఉత్సవాలు జరుగుతాయి. వేలాది యాత్రికులు ఈ ఉత్సవాలలో పాల్గొంటారు ఇక్కడ పెద్ద జలవిద్యుత్ కేంద్రం ఒకటి నిర్మింపబడుతున్నది. ఇది "అదు నిక దేవాలయాలలో ఒకటి" అని జవహర్‌లాల్ నెహ్రూ అభివర్ణించారు.

(సశేషం)

"అద్యతన భావిలో మధ్యంతరం ఎన్నికలు"

జనసంఘం నాయకుడు శ్రీ బాజ్‌పాయ్ భావన

న్యూఢిల్లీ, జనవరి 16— అద్యతన భావిలో మధ్యంతర ఎన్నికలు జరగవచ్చునని తాను భావిస్తున్నట్టు జనసంఘం అధ్యక్షుడు శ్రీ అటల్‌బిహారీ బాజ్‌పాయ్ నిన్న ఇక్కడ ఎత్తారు.

ఎత్తికా విలేకరులతో మాట్లాడుతూ అందుకు మూడు కారణాలను అయన ఉటంకించారు.

పార్లమెంట్ ఒడిశా సమావేశ తేదీని నాలుగు రోజులపాటు హఠాత్తుగా వాయిదా వేయడం అ విధంగా తాను భావించడానికి మొదటి కారణమని అయన తెలియజేశారు.

లోకసభ సచివాలయం నుంచి తన కందిన సమాచారాన్నిబట్టి, మొదటివారం కార్యక్రమంలో రైల్వే బడ్జెట్ లేదని తెలుస్తున్నదని ఆయన చెప్పాడు.

రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ మార్చి 1 వ తేదీ తరువాతనే జరుగుతుంది. ఈ మూడు కారణాలు తాను అ విధంగా భావించడానికి కారణమని అయనిచెప్పాడు.

మధ్యంతరం ఎన్నికలకు తమ పార్టీ వ్యతిరేకమని కాం. అని అంటే తాము భయపడబోమని శ్రీ బాజ్‌పాయ్ చెప్పారు.

చండీఘర్ సమస్య

అప్పీలుకు శ్రీ మనోహర్‌కు ఢిల్లీ హైకోర్టు అనుమతి

న్యూఢిల్లీ, జనవరి 16 — చండీఘర్ భాషాసంఘం ప్రాతిపదికపై హరియానాకు చెందాలని దాఖలుచేసిన రిట్ పిటిషన్‌ను కొట్టివేస్తూ హైకోర్టు యిచ్చిన తీర్పుపై అప్పీలు చేసుకోవడానికి ఢిల్లీ హైకోర్టు మొన్న హరియానాకు చెందిన శ్రీ మనోహర్‌లాలకు అనుమతి ఇచ్చింది.

గత సోమవారంనాడు రిట్ పిటిషన్‌ను డ్రావిచేసిన డివిజన్ బెంచి ఇప్పుడు అప్పీలుకు అనుమతి ఇచ్చింది.

అధికార కాంగ్రెస్‌లో శ్రీ బ్రహ్మప్రకాశ్ తెగతెంపులు

న్యూఢిల్లీ, జనవరి 16— మాజీ రిపబ్లికన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మప్రకాశ్ అధికార ఎక్స్ కాంగ్రెస్‌తో తన సంబంధాలను తెంచివేసుకున్నారు.

పార్టీ అధ్యక్షుడు శ్రీ జగజీవన్‌రామ్‌కు రాసిన లేఖలో, ఇవి అంతిమాన్ని ప్రకటిస్తూ తాను రాజీనామా చేస్తున్నానని, అ పేర్కొన్నారు తనకు బాధ ఉందని తాను భావిస్తున్నానని, అందువల్ల స్వేచ్ఛగా యాయులు పిలుపుకోడానికి తనకు స్వేచ్ఛ కావాలని తెలియజేశాడు.

కేంద్ర పురావస్తు ఎండ్ రీసెర్చి సమావేశం జనవరి 17వ తేదీ మద్రాసులో జరుగుతుంది.

కొత్తవలస-కిరందూల్ మార్గంపై ప్యాసింజర్ రైళ్లు

ప్రతిపాదనపై శ్రద్ధతో పరిశీలిస్తున్నట్టు నైరుతి రైల్వే అధికారి వెల్లడి

రైళ్ళను వేగవంతం చేసే చర్యలు గైకొంటున్నట్టు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) విశాఖపట్నం జనవరి 16—

బైలదిల్ల గనులనుంచి విశాఖపట్నంకు ముడి ఇనుము చేరవేసే నిమిత్తం నిర్మించిన కొత్తవలస, కిరందూల్ రైలుమార్గంపై ప్యాసింజర్ రైళ్ళు ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనను అధికారులు చురుకుగా పరిశీలిస్తున్నారు.

ఈ ముడియినుమును ఆపాదకు ఎగుమతి చేస్తున్నారు

వాల్తెరు డివిజన్‌ను సందర్శించిన నైరుతి రైల్వే జనరల్ మేనేజరు శ్రీ ఎస్ ఎస్. ముఖర్జి నేడిక్కడ పత్రికా గోష్ఠిలో మాటాడుతూ, ప్యాసింజర్ రైళ్ళు ప్రవేశపెట్టే ఎత్తనానికి అధికారులు అత్యంత ప్రాధాన్యాన్ని ఇస్తున్నారని. ఈ రైలు మార్గాన్ని విద్యుద్దీకరణగా వింటే ప్రతిపాదన కూడా పరిశీలనలో వున్నదని తెలియజేశాడు.

ఉపఉపాదాన్ని పొందిన తర్వాత ఈ పథకాన్ని సంపూర్తి గావించడానికి మూడు నుంచి నాలుగు సంవత్సరాలు పట్టగలదని, దాదాపు ఇరవై కోటి రూపాయల వ్యయం కాగలదని. విద్యుద్దీకరణ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరణాత్మకమైన పథకం ఈ వారకే జరిగిందని అయన తెలిపాడు.

కొత్తవలస కిరందూల్ రైల్వే లైనుపై ప్యాసింజర్ రైళ్ళు నడపడం, విద్యుద్దీకరణ గావించిన తర్వాత విశాఖపట్నం ఏజన్సీలోని సుందరమైన అటవీ ప్రాంతం, అదే మార్గంపైగల ఒరిస్సా, మధ్య ప్రదేశ్‌లోని తరిత అందమైన ప్రదేశాలు విహార యాత్రా కేంద్రంగా రూపొందగలవని శ్రీ ముఖర్జి అభిప్రాయం వ్యక్తం చేశాడు.

వాల్తేరు చుట్టూ ప్రక్కల పారిశ్రామిక అభివృద్ధి పాలిస్తూ రేపు ప్రాంతానికి సరుకుల రవాణా మరింత అధికం పారిశ్రామిక ప్రదేశాలకు రైల్వే కనెక్షను వేలకొద్దు తున్నారని నొక్కి, గుంటూరు, నెల్లూరు, లాకావరం చేసే చర్యలు గైకొంటున్నారని అయన వెల్లడించాడు

రు. 25 లక్షల వ్యయంతో డీజిల్ లోకో షెడ్డు విస్తరించ జేయగలరని అయన తెలిపాడు.

ఇక్కడ కొత్తగా, పరికొత్త ఎక్స్‌రే విభాగంతో, ఎనభై పడకలతో నిర్మించిన రైల్వే ఆస్పత్రి, అగ్నేయ రైల్వే లేబర్ కంట్రాక్టు సొసైటీని జనవరి పదేవరే సందర్శించారు

భార్యను హత్య చేసిన వ్యక్తికి యావజ్జీవశిక్ష

రాజమండ్రిలో జడ్జి తీర్పు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, జనవరి 16— తూర్పు గోదావరిజిల్లా అదిషనల్ జడ్జి శ్రీ రాయ్ మోహన్‌లాల్ రాకోటు తాలూకా తిరువలికి చెందిన ఎడ ముసలంబావును భార్య కమలమ్మను చంపాడనే అభియోగంలో 302 భారతీయ శిక్షాస్మృతి ప్రకారం విచారించి ఇటీవల ముసలంబావును దోషిగా నిర్ణయించి తీర్పు ఇచ్చారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ముద్దాయి యాదరావును చెందిన చింతా సూర్యప్ప కుమార్తె కమలమ్మను పెండ్లి యాడాడు.

కమలమ్మ దిల్లెలుకు 1960 మే నెలలో తెలి రాతి వివాహం ఎన్నాళ్ళు ముద్దాయి ముసలంబావు భార్య కమలమ్మతమితమొకి కిరసనాయిలు నుంచి యాదరావుకు అయిదుదేరి వెళుతూ మామిడిపండువిత్తు ఒక కిట్టీపాపువిత్తు తగి రెండు 'కోకో కోలా'లను కొని గానులో పోసుకొని ఒక దాహం విషంకలిపి భార్యకు ఇచ్చాడు.

అమె దాహంతో కొంతసేపటికి మామిడి కుడుపుతో వే ఎమిళోయింది.

నగరం పోలీసు బాడు దర్యాప్తు చేసి కేసు నడిపించాడు.

అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ టి ఎస్. కృష్ణ ప్రాసిక్యూషన్ తరపున శ్రీటి వి టి కె ఎ ప్రతిపాదించిన ముద్దాయి తరపున వాదించారు.

46 బస్తాల బియ్యం పట్టివేత

ఆంధ్ర–తమిళనాడు సరిహద్దు వద్ద విజిలెన్స్ అధికారుల చర్య

హైదరాబాద్, జనవరి 16— ఆంధ్రప్రదేశ్ తమిళనాడు సరిహద్దులో విజిలెన్స్ శాఖ ఉద్యోగులు 46 బస్తాల బియ్యం దొంగరవాణా చేస్తున్న ఒక లారీని ఎదుకొని 12 వేల రూపాయల నగదును అప్పచేసి లారీని స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా దక్షిణ రాష్ట్రాల (బియ్యం ఎగుమతుల (కుంభకోణ) ఉత్తరపు 1964 క్రింద నడుగుతున్న వ్యక్తులను అరెస్టు చేసినట్లు విజిలెన్స్ శాఖ సూపరింటెండెంట్ శ్రీ జి గురువారావు వెల్లడించారు

బియ్యం దొంగరవాణాకు ప్రయత్నించిన ఎవరి పరిపదంచిని విజిలెన్స్ అధికారులు అరెస్టు చేశారు.

వీరిలో ముగ్గురు తమిళనాడుకు ఏడు బస్తాల బియ్యం ఒక కారులో ఎగుమతి చేస్తూ తిరువివారపాలెం వద్ద పట్టుబడ్డారు.

మహారాష్ట్రకు ఎగుమతి ఎదవంగా మరి వద్దు దొంగరవాణా చేస్తూవుండగా మరి ఏడుగురిని పిడాబాదు జిల్లా నగ్నిపూర్ వద్ద అరెస్టుచేశారు

తెనాలి తాలూకాలో ప్రముఖ ప్రతిపక్ష కాంగ్రెస్ నేతల పర్యటన

(ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, జనవరి 16— తాలూకా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం, తెనాలి పట్టణ పరిధిలో కాంగ్రెస్ సభ ఈ నెల 18 వ తేదీన కన్యకాపరమేశ్వరి దేవస్థానం కళ్యాణ మండపం అవరణలో జరుగుతుందని కాసు బ్రహ్మానందరెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి, పి. శివశంకర్ తదితరులు పాల్గొంటారు

త్వరలో తెనాలి తాలూకా పర్యటించనున్న శ్రీమతి కారు కళ్యారిస్తా శ్రీయుతులు రామనుభగ్గిసింగ్, అశోక్ మెహతా, నీలం సంజీవరెడ్డి కార్యక్రమాలను ఈ సమావేశంలో రూపొందిస్తారు. ప్రతిపక్ష కాంగ్రెసును సంబంధించిన వివిధ సమస్యలపై కూడా చర్చలు జరుపుతారు

బందరులో శ్రీ పినపాల చంద్రశేఖరరావు మృతి

బందరు, జనవరి 16— తెలుగువారి మొదటి టాకీ చిత్రాలు నిర్మించిన శ్రీ పినపాలదాసు సుమారుడు శ్రీ పినపాల చంద్రశేఖరరావు 14 వ తేదీ పాయింట్ మృతి చెందారు అయన వయస్సు 43 సంవత్సరాలు

శ్రీ చంద్రశేఖరరావు స్థానిక మిషనరీ బాలికల పాఠశాలకు, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ఇద్దరు సుమారైలు వున్నారు.

ప్రధానిపట్ల శ్రీ సి. బి. గుప్తా వైఖరి

దురదృష్టకరమని శ్రీ డి పి మిశ్రా వ్యాఖ్య

జబల్పూర్, జనవరి 16— అఖిలభారత కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ డి పి. మిశ్రా నేడు న్యూఢిల్లీ వెళుతున్నారు. అయన బొంబాయి మహారాష్ట్రాన్ని జరగనున్న కొత్త వర్కింగ్ కమిటీ ప్రత్యేక సమావేశం పాల్గొంటారు.

శ్రీ మిశ్రా ఇక్కడి ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ జనవరి 18వ తేదీ జరగనున్న సమావేశం చెప్పుకు అంటూ ఉన్నవి రాగలవని, బహుశా ఒకటికంటే ఎక్కువ సమావేశాలు జరగవచ్చునని చెప్పాడు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జనవరి 18 వ తేదీ ఎర్రకోటపై జెండా ఎగురవేసిన జనవరి 14 వ తేదీ సనే మహారాష్ట్రలో జరగవలసి అయన చెప్పాడు. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి బి గుప్తా వైఖరి గురించి ప

ప్రధాని నియంతృత్వ ధోరణి

డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 16— కామన్ కోరిన కమిటీ ఒక జాతీయ ప్రధాని పర్యాన్ని కూల్చివేయగలము అని యు పి పర్యటనలో ప్రధాని పేర్కొన్నట్టు వచ్చిన వార్తపై ప్రతిపక్ష కాంగ్రెసు నాయకుడు డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ మొన్న తీవ్రంగా విమర్శించారు.

ప్రధాని వ్యాఖ్యపట్ల ఆయన విస్మయం ప్రకటించారు.

ఆమె నియంతృత్వ ధోరణి-, అసహనాన్నికి ఈ వ్యాఖ్య నిదర్శనమని డాక్టర్ సింగ్ అన్నారు.

దొంగవైర్‌లెస్‌లైసెన్స్ ఇన్‌స్పెక్టర్ అరెస్టు

హైదరాబాద్, జనవరి 16— వైర్‌లెస్ లైసెన్స్ ఇన్‌స్పెక్టరునని చెప్పుకొంటున్న మహేంద్రగిరి అన్న అనే రాజేంద్రకుమార్‌ను బాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ అరెస్టు చేశారు.

అతడు రేడియో లైసెన్సులు తనిఖీ చేస్తూ, వర్తాన్ లైసెన్స్ ఫీజుకింద నగదు వసూలుచేస్తూ, బోగస్‌రసీదులు జారీచేస్తున్నాడట.

ఆసిస్టెంట్ డైరెక్టర్ (వైర్‌లెస్) శ్రీనివాస్ గుప్తా కేసును దర్యాప్తుచేస్తున్నారు.

రాష్ట్రపతి ఎన్నిక వివాదంలో నూతనాంశాలు

సుప్రీంకోర్టులో విచారణ సందర్భంలో న్యాయవాది శ్రీ శర్మ ప్రభృతుల వివరణ

న్యూఢిల్లీ, జనవరి 16—

రాష్ట్రపతిగా శ్రీ వి. వి. గిరి ఎన్నికను సవాలుచేస్తూ పార్లమెంటు సభ్యుడు శ్రీ అబుల్ ఘనిఢార్ దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్న ఆరోపణలు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నిక చట్టం (1952) కింద లంచంగా పరిగణించ వచ్చా లేదా అనే విషయం కొత్తగా తలఎత్తినది.

శ్రీ వి. వి. గిరి న్యాయవాది శ్రీ వి కె. దత్తరి మొదలగువారు కొత్తగా ఈఅంశాన్ని సుప్రీంకోర్టు పరిశీలనకు స్వీకరించినది.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. శ్రీరామారెడ్డి తరఫున న్యాయవాది శ్రీ కె. పి. శర్మ తన వాదనను కొనసాగిస్తూ శ్రీ ఎన్. సంజీవరెడ్డి శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ అతుల్యఘోష్, శ్రీ ఎస్. నిజలింగప్ప వ్యక్తిగత ప్రవర్తన గురించి తీవ్ర ఆరోపణలుచేస్తూ, ప్రకటించిన కరపత్రం వారి కీర్తి ప్రతిష్ఠలను తీవ్రంగా దెబ్బతీసిందని అన్నారు.

ఈ ఆరోపణలు ఓటర్లలో ఆందోళన కలిగించినవని, వారు స్వేచ్ఛగా వ్యవహరించడానికి వీలులేకుండా చేసినవని ఆయన ఆరోపించారు.

ఇమిటేషన్ పత్రాలను దాఖలు చేయడంలోనే అభ్యర్థి నిలబడేహక్కు పూర్తి కాలేదని, పోలింగ్ పూర్తయ్యేవరకు వుంటుందని శ్రీ శర్మ వాదించారు.

వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీయడంద్వారా అభ్యర్థి సమర్థవంతంగా పోటీచేసే శక్తి కోల్పోయేవిధంగా చేయడం జరగవచ్చునని ఆయన అన్నారు.

అదేవిధంగా ఓటింగ్ హక్కు కూడా ఉందని పోలింగ్ రోజున ఓటు వెయడమే గాక, స్వేచ్ఛగా ఓటువేసే వాతావరణం వుండాలని ఆయన అన్నారు.

శ్రీ శివకృష్ణసింగ్ తరఫున న్యాయవాది శ్రీ లక్ష్మీచ్‌పాల్ వాదిస్తూ హిమాచల్ ప్రదేశ్ వంటి కేంద్ర పాలిత ప్రాంతాలలో ఎన్నికయిన అసెంబ్లీ సభ్యులకు రాష్ట్రపతి ఎన్నికలో ఓటుచేసే హక్కునకు అక్రమంగా కొంగిందరావి వాదించారు.

కేంద్ర పాలిత ప్రాంతాల అసెంబ్లీల సభ్యులకు ఓటింగ్ హక్కులేదని, ఈ విషయం రాజ్యాంగంలో స్పష్టంగా వుందని న్యాయమూర్తి పి. కె. వ్యాఖ్యానించారు.

న్యాయమూర్తి శ్రీ భార్గవా మాట్లాడుతూ కేంద్రపాలిత ప్రాంతాలలోని అసెంబ్లీలో శాసనసభలుగా వ్యవహరిస్తున్నప్పటికీ అవి శాసనసభలు కావని అన్నారు.

కేంద్రపాలిత ప్రాంతాలలోని శాసనసభలు పార్లమెంటు ఆమోదించిన చట్టం ప్రకారం పని చేస్తున్నాయని అన్నారు.



[illegible] బోర్డు పరం జరిగినప్పటి చిత్రం ఎడమ నుంచి కుడికి శాసన సభ్యులు శ్రీ అడుసుమిల్లి సూర్యనారాయణ, మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం, ప్రారంభోత్సవంచేసిన పేక్ ముక్తార్, బాగస్వాములు శ్రీ కె వెంకటేశ్వర రావు, శ్రీ ఎస్. చెన్నకేశవరావు

బయాఫ్రా లొంగుబాటు

ఆత్మాయిక పరిస్థితి కొనసాగగలదని నైజీరియా ప్రభుత్వాధినేత ప్రకటన

తిరుగుబాటు నాయకులకు క్షమాభిక్ష

లాగోస్, జనవరి 16—

బియాఫ్రా లొంగిపోయినట్టు జనరల్ ఫిలిప్ ఇఫెంగ్ నిన్న నైజీరియా అధిపతి జనరల్ యాకుబు గోవాన్‌కు తెలియజేశారు.

జనరల్ ఇఫెంగ్ మరొక అయిదుగురు బయాఫా నాయకులతోకలసి ఇక్కడకు వచ్చారు. వారు నైజీరియా అధిపతి జనరల్ గోవాన్ నివాసభవనం వున్న డోడన్ బారక్స్‌కువెళ్ళి లాంఛనపూర్వకంగా లొంగుబాటు ఎక్కాన్ని అందించారు.

విధానం వ్యక్తంచేసే స్వరంతో తమ ప్రజలు నైజీరియా ఫెడరల్ రిపబ్లిక్ అధికారాన్ని గుర్తిస్తున్నట్టు ఆయన ప్రకటించారు. నైజీరియాతో తాము పూర్తిగా సహకరిస్తామని ఆయన హామీఇచ్చారు.

"స్వాగతం ఫిలిప్" అంటూ నైజీరియా అధిపతి జనరల్ గోవాన్ బయాఫా నాయకుని కౌగలించుకొన్నారు.

బయాఫా ప్రతినిధి వర్గం సభ్యులతో జనరల్ గోవాన్ కరచలనం చేశారు. బయాఫా వెర్పాటుకు దోహదం చేసిన వారందరికీ క్షమాభిక్ష ప్రసాదిస్తున్నట్టు ఆయన ప్రకటించారు.

దేశాన్ని కదిపి పారిపోయిన బయాఫా నాయకుడు జనరల్ ఒజుక్వు 'విచ్ఛిన్నం' వలన అంతర్యుద్ధం జరిగిందని జనరల్ గోవాన్ అన్నారు.

"ఇప్పుడు ఒజుక్వు ఎక్కడున్నారు? ప్రజలక్యాగాల ఎరింగా వచ్చిన సంపదను స్వీయ సుఖంకోసం వినియోగించుకొంటూ హాయిగా వున్నారు" అని ఆయన అన్నారు.

"మేము ఎవరిపట్ల ద్వేషభావంతో ఎన్నడూ పోరాడలేదు అని అయిన అన్నారు.

"తూర్పు ప్రాంతంలోని మా సోదరులకు తిరిగి ఇప్పుడు కలగాము మా క్షేమం గురించి మీ అధికారులకు సోదరులకు తెలియజేయండి" అని ఆయన అన్నారు

"సంతర్యుద్ధం ముగిసింది. మన బాధలు కూడా ముగిసాయి" అని ఆయన అన్నారు.

"మనమంతా స్వేచ్ఛగా జీవించే దేశపునర్నిర్మాణం కోసం కృషి చేద్దాము" అని ఆయన అన్నారు.

"మేము యిచ్చిన హామీ లన్నింటినీ గౌరవిస్తాము అని అన్నారు. మాజీ బయాఫా పౌరుల ఆస్తులకు, ప్రాణానికి రక్షణ వున్నట్టు ఆయన తెలిపారు.

బయాఫా నాయకుని విజ్ఞప్తి

"మా ప్రజలను తుడిచిపెట్టివేయడానికి నైజీరియా ప్రయత్నిస్తున్నది. మా ప్రజలను రక్షించండి" అని జనరల్ ఇఫెంగ్ సంతకంవున్న మాజీ బయాఫా నాయకుడు జనరల్ ఒజుక్వు విన్న ఒక ప్రకటనలో వివిధ దేశాల ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

ఆకలిదాహంతో బయాఫా లొంగిపోవలసి వచ్చిందని ఆయన అన్నారు.

నేను జీవించివుంటే బయాఫా జీవించి వుంటుంది." అని ఆశాభావంతో తాను ప్రజాభావికి వచ్చినట్టు ఆయన తెలిపారు.

కాంగ్రెసు పార్టీకి చెన్నారెడ్డి హెచ్చరిక

తెలంగాణాపట్ల తగునిర్ణయం గైకొనకపోతే రాజీనామాకు సంసిద్ధత

హైదరాబాద్, జనవరి 16— జనవరి 21 వ తేదీన ఏర్పాటు చేస్తున్న తెలంగాణా లెజిస్లేటర్స్, ఎం. ఎ. ఎల్. ఎ. ఎం. ఎ. పి. సభ్యుల సమావేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక అవిశ్వాసమైన విధానం చేపట్టనివి సమావేశంలో తాను కాంగ్రెసును విడిచి పెడగలనని ప్రజాసమితి చెయిర్మన్ డాక్టర్ చెన్నారెడ్డి నేడు బెదిరించారు.

తెలంగాణా ఆందోళన ప్రజల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన ఈ హెచ్చరిక చేశారు.

అయితే 28వ తేదీ సమావేశంలో ఏ నిర్ణయం జరగాలని తాను ఆశిస్తున్నారో ఆ విషయం ఆయన స్పష్టంగా చెప్పలేదు.

అనంతరం సమావేశకర్త శ్రీ రాజారామ్ మాట్లాడుతూ, తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శిగా తనకు ఆహ్వానం అందించినట్టు చెప్పారు.

38 మంది ఎమ్.ఎల్.ఎ లు, ఎనిమిది మంది శాసనమండలి సభ్యులను, 11 మంది ఎమ్. పి. లను, అయిదుగురు ఎం ఎల్ సి సభ్యులను ఆ సమావేశానికి ఆహ్వానించినట్టు ఆయన చెప్పారు.

శ్రీ కొండా లక్ష్మణ్ కూడా ఆహ్వానితులలో ఒకరని ఆయన అన్నారు.

ఆ సమావేశంలో రాజీనామా పరిస్థితులను, పరిణామాలను సమీక్షించి ఒక నిర్ణయం గైకొనగలరని ఆయన అన్నారు.

ఏ నిర్ణయం తీసుకున్నా తీసుకోబోయిన ప్రభుత్వానందరెడ్డిని బలపరచారని మాత్రం ఆ సమావేశం నిర్ణయించగలదని తెలుస్తున్నది.

తెలంగాణా ప్రజల ప్రత్యేకతెలంగాణా కాంగ్రెసు కమిటీతో సంప్రదించినట్లయితే ప్రత్యేక తెలంగాణా కోరికను అది సమర్థనం కాకపోవచ్చని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

ప్రత్యేక తెలంగాణా సిద్ధించేవరకు తమ పార్టీ రాజకీయాలను ఒక ప్రక్కన వుంచాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు

యూరోపియన్ కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధుల సభ

మాస్కో, జనవరి 16— యూరోపియన్ కమ్యూనిస్టు వర్కర్స్ పార్టీల ప్రతినిధుల సమావేశం మొన్న 14,15 తేదీలలో ఇక్కడ జరిగింది.

యూరప్‌లో శాంతి పరిరక్షణ, సమస్త భద్రతకు సంబంధించిన అంశాలను ఈ సమావేశంలో పరిశీలించినట్టు ఒక ప్రకటనలో తెలిపారు.

భూటాన్ నేషనల్ అసెంబ్లీ ప్రతినిధివర్గం 20న బీహార్ ఆగమనం

పాట్నా, జనవరి 16— భూటాన్ నేషనల్ అసెంబ్లీ (పార్లమెంట్)కి చెందిన 15 మంది సభ్యులతో ప్రతినిధివర్గం ఈ నెల 20 వ తేదీన బీహార్ వస్తుంది. ఆ బృందం ఇండియాలో పది రోజులపాటు పర్యటిస్తుంది.

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ సాంస్కృతిక కార్యక్రమాల కింద ఈ పర్యటన ఏర్పాటుచేయబడింది.

పశ్చిమ బెంగాల్ ఫ్రంట్ విచ్ఛిత్తికి మార్క్సిస్టుల యత్నం

బంగ్లా కాంగ్రెసు నాయకుని ఆరోపణ

రాష్ట్ర ప్రభుత్వంపై ముఖ్యమంత్రి చేసిన విమర్శలను ఉపసంహరించుకునే ప్రశ్న లేదని స్పష్టీకరణ

కలకత్తా, జనవరి 16—

పశ్చిమ బెంగాల్‌లో కమ్యూనిస్టు మార్క్సిస్టులు సాగిస్తున్న అవాగరిక చర్యలకు స్వస్తి చెప్పాలని బంగ్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వాణిజ్య, పారిశ్రామిక శాఖమంత్రి శ్రీ సుశీల్ కుమార్ ధారా నిన్న కోరారు

శ్రీ ధారా ఒక పత్రికా ప్రకటనచేస్తూ, ఇట్టి విజ్ఞప్తిచేశారు.

యునైటెడ్ ఫ్రంట్‌లో విభేదాలు ఏర్పడ్డానికి చర్చలు జరుపుతున్న సందర్భంలో మొన్న సమావేశాన్ని ఏర్పాటుచేయడానికి జరిగిన ప్రయత్నాలు విఫలంఅయినప్పుడు శ్రీ ధారా తాత్రీచేసిన ఈ పత్రికా ప్రకటనను ప్రాధాన్యంకలదని ఇక్కడి అభిజ్ఞ వర్గాలు భావిస్తున్నాయి

జనవరి 15వ తేదీన మార్క్సిస్టుకమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎ.మోదీదాసిగుప్తా యునైటెడ్ ఫ్రంట్‌కు పంపిన ఒక లేఖలో రాష్ట్ర ప్రభుత్వంపై ముఖ్యమంత్రి బంగా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీ చేసిన విందారోపణలను వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కోరారు.

ఫ్రంట్‌లో భాగస్వాములైన పార్టీల మధ్య సంప్రదింపులను బాధ్యత శ్రీ దాసిగుప్తా వారిదేనని శ్రీ ధారా ఆరోపించారు.

మొత్తం రాష్ట్రంలో మార్క్సిస్టు కమ్యూనిస్టులు సాగిస్తున్న హింసాకాండను ప్రతిఘటించడానికి యునైటెడ్ ఫ్రంట్ తీసుకున్న చర్యలు తెలిసికొనగోరుతూ ఆతడు తాను పాల్గొంటం వెలిపుస్తూనే ఫ్రంట్‌లో కీలక స్థానం వహిస్తున్నవారి బయటుకు కారణాలు మొన్నటి సమావేశం యత్నాలు విఫలమైనవని తాము విశ్వసిస్తున్నట్టు శ్రీ ధారా తెలియజేశారు

యునైటెడ్ ఫ్రంట్ అధికారంలోకి వచ్చిన తర్వాత పోయిన పది మాసాలలోను మార్క్సిస్టు కమ్యూనిస్టులు చేసిన ప్రకటనలు, వారి కార్యకలాపాలు ఫ్రంట్‌లో విభేదాలకు ఎక్కువగా దుస్సహమైన పరిస్థితిని సృష్టించడంలో ఆసక్తి అయినవి అరోపించారు.

శాంతిభద్రతలు జరుగుతున్న విషయంలో శ్రీ దాసిగుప్తా ఒక లేఖ వ్రాయడం ఫ్రంట్‌ను బద్దలుచేయడానికి జరిగిన చివరి యత్నాలకి నిదర్శనమని శ్రీ ధారా వ్యక్తం చేశారు

గాంధేయ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీ రాష్ట్ర ప్రభుత్వంపై చేసిన విమర్శలను ఉపసంహరించుకునే ప్రశ్న లేదని శ్రీ ధారా ఉదాటించారు.

శ్రీ ముఖర్జీ చేసిన వ్యాఖ్యలు సముచితమని అయిన పేర్కొన్నారు.

తిరువనంతపురం ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణాకరన్ జనవరి 15 వ తేదీన మాట్లాడుతూ అనేక రాష్ట్రాలను కంట్రోల్ చేస్తూ ఆయా రాష్ట్రాలను కంట్రోల్ చేయడానికి ప్రజలకు విజ్ఞప్తి చేసినట్టు మద్రాసు వార్త.

"గుప్తా మంత్రివర్గం పతనం తప్పనిసరి"

అధికారపక్షం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ బహుగుణ ప్రకటన

లక్నో, జనవరి 16—

శ్రీ సి. బి. గుప్తా నాయకత్వానవున్న ప్రస్తుత ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం పతనం కావడం తప్పనిసరి అని అధికారపక్షం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్ ఎన్ బహుగుణ నిన్న ఇక్కడ చెప్పారు.

ప్రధాన మంత్రితోబాటు శ్రీ బహుగుణ ఉత్తర ప్రదేశ్‌కు చెందిన పది తూర్పు ప్రాంత జిల్లాలలో పర్యటించిన తరువాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. తాము వెళ్ళిన ప్రతిచోట, రాష్ట్ర శాసన సభ రద్దై వారి మద్దతు సంపాదించడానికి వత్తిడి చేస్తున్నట్లు కాంగ్రెస్ వాదులు ఫిర్యాదులు చేశారని. ఇది అధికార గ్రూపులోని విస్ఫోటనను తెలియజేస్తుందని ఆయన చెప్పారు.

ప్రధానమంత్రి అధికారాన్ని శ్రీ సి. బి. గుప్తా పనిచేయడం తనకు ఎత్తేకింది అందోళన కలిగించినవి. ప్రధానమంత్రితో విమర్శించడంలో పొరపాటులేదని. కాని, ప్రధాని అధికారాన్ని వినియోగించడం ప్రమాదకర పరిస్థితులకు దారితీస్తుందని, దేశసమైక్యతకు ప్రమాదకరమని, జాతీయ వ్యతిరేకమైనదని శ్రీ బహుగుణ చెప్పారు.

తనను వ్యతిరేకించినవారు జాతీయ వ్యతిరేకులని ప్రధాని తన పర్యటనలో చెప్పారన్న ఆరోపణను శ్రీ బహుగుణ ఖండించారు.

శ్రీ గుప్తా ప్రభుత్వం పడిపోతే మధ్యంతరం ఎన్నికలు జరగవలసిన అవసరం లేదని, రీతి చెందిన శ్రీ గుప్తా, ఇతరులను భయపెట్టడానికి ప్రచారంచేశారని మరి ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ బహుగుణ చెప్పారు.

"రాష్ట్రం వెనుకబాటుకు శ్రీ గుప్తా ప్రధాన కారణం"

న్యూఢిల్లీ, జనవరి 16— రాష్ట్రం వెనుకబడి వుండడానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి గుప్తా ప్రధాన కారకుడని అధికారపక్ష కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ గత రాత్రి ఇక్కడ విందిందారు.

ప్రధాన మంత్రికి శ్రీ గుప్తా వ్రాసిన లేఖ విషయం ప్రస్తావించి, శ్రీ గుప్తాకు రాష్ట్ర కాంగ్రెస్‌లో 1947 నుంచి 1967 వరకు పూర్తి అధికారాలతో వున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక విధానం దారుణతకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన దుర్కుసూచనలైనా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సంపదనను ఒక్కదానైనా చెప్పవలసిందని శ్రీ బహుగుణ శ్రీ గుప్తాను సవాల్ చేశారు.

కేంద్రంలో అధికారంలో ఉన్నవారి వాయకత్వంక్రిందే పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాయని అయిన చెప్పారు.

ఇతర రాష్ట్రాల నాయకులు తమ రాష్ట్రాలకోసం కృషిచేస్తూ ఉంటే శ్రీ గుప్తా తన ప్రజలకు ధనం పోగుచేసుకోవడంలోను, గూపు రాజకీయాలలోను విమర్శిస్తూ ఉన్నారని శ్రీ బహుగుణ చెప్పారు.

రాష్ట్రంలో వారి మద్దతు స్థానపరుచుకోవడం ప్రభుత్వం ప్రోత్సాహం యివ్వలేదని శ్రీ గుప్తా చేసిన ఆరోపణను అయిన ఖండించారు.

రాష్ట్రంలో ప్రధాన మంత్రి పర్యటనను గురించి లేవనెత్తిన వివాదాన్ని గురించి ప్రస్తావించి, ప్రభుత్వ, పార్టీ వివాదాలను ప్రజలకు వివరించవలసిన విధి ప్రధాన మంత్రికి వుందని శ్రీ బహుగుణ అన్నారు. దీనిని ఎవరో చేయడం కేంద్ర ప్రభుత్వ అధికారాన్ని సవాలు చేయడమేనని అయిన అన్నారు.

రాష్ట్ర పరిస్థితులను గురించి ప్రధాన మంత్రికి కలవకుండా కర్తవ్యపరుడుకు అయిన శ్రీ గుప్తాను విమర్శించారు. దీనిని బట్టి శ్రీ గుప్తాను రాష్ట్ర ఎలాగ శ్రేయస్సుగాక, అధికార రాజకీయాలపట్ల ఆసక్తి వున్నదని స్పష్టమౌతున్నదని, రాష్ట్ర సంక్షేమానికి అడ్డంకిగావున్న శ్రీ గుప్తా రాజకీయాలనుంచి విరమించాలని శ్రీ బహుగుణ విజ్ఞప్తి చేశారు.

వడరన్ రైల్వేకు చెందిన మైసూరు—అరసికెరె సెక్షన్‌లో గల బెళగూళ, పాగరకెరె స్టేషన్‌లమధ్య జనవరి 15వ తేదీన గూడ్సుబండి పట్టాలు తప్పిపోగా పరస్పర రాకపోకలకు అంతరాయం కలిగినట్టు వార్త.

మహారాష్ట్రకు ప్రతిపక్ష కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ

మద్దతు సంపాదించలేదని రాష్ట్రమంత్రి శ్రీ దేశాయ్ వెల్లడి

బొంబాయి, జనవరి 16— మహారాష్ట్ర అడ్‌హాక్ కమిటీని ఏర్పాటుచేయాలని ప్రతిపక్ష కాంగ్రెసు తలపెట్టిందువల్ల రాష్ట్ర కాంగ్రెసులో చీలిక తెచ్చుకురాలేదని మహారాష్ట్ర రెవిన్యూశాఖమంత్రి శ్రీ డి. ఎస్. దేశాయ్ నిన్న ఇక్కడ చెప్పారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ నాసిక్ అలీ నిన్న న్యూఢిల్లీలో చేసిన ప్రకటన విషయం ఆయనదృష్టికి తీసుకురాగా శ్రీ దేశాయ్ అడ్‌హాక్ కమిటీకి ఏదైనా మద్దతులభిస్తే, అది స్వార్థపరుల నుంచేనని, అదికూడా ఎక్కువగా వుండదని ఆయన చెప్పారు.

శ్రీ జగజీవన్‌రామ్ శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వానవున్న కాంగ్రెస్ ద్వారానే న్యాయం జరుగుతుందని మహారాష్ట్రలోని సామాన్యుడు భావించడం ప్రారంభించాడని శ్రీ దేశాయ్ చెప్పారు.

హిందుస్తాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ

సమ్మె కొనసాగింపుకు నిర్ణయం

హైదరాబాద్, జనవరి 11— 'అవ్యయంగా' చేస్తున్న సమ్మెను విరమించి తిరిగి పనులకు హాజరు కావలసిందని హిందూస్తాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ మేనేజిమెంటు ఇచ్చిన సలహాను ఉద్యోగులు కార్మికుల సంఘం నిన్న తిరస్కరించింది.

అవసరమైన దర్యాప్తు కొనసాగించడానికి తమకు హక్కుకలదని, ఎమ్మెల్ పాల్గొన్న కార్మికులపై క్రమశిక్షణా చర్య కూడా కొనసాగనున్నదని మేనేజిమెంటు హెచ్చరించింది.

మేనేజిమెంటు చేసిన విజ్ఞప్తిని తిరస్కరిస్తూ ఎటువంటి బెదిరింపులనైనా లెక్కచేయకుండా కార్మికులు తమ పోరాటం సాగించగలరని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ప్రకాశం నిన్న ప్రకటించారు.

మేనేజిమెంటు చేసిన ఒక అహింసాత్మక ప్రకటన ప్రకారం కార్మికులలో హెచ్చుమంది సమ్మెలో వున్నారు

సర్వరాపుపేట మున్సిపాలిటీ నోటిఫికేషన్

ఇందుమూలముగా వలసంబరికి తెలియపడునదేమనగా ఆంధ్ర ప్రదేశ్ మునిసిపల్ యాక్టు 1965 యొక్క సెక్షను 81 (1) (a) (i) క్రింద సర్వరాపుపేట మున్సిపల్‌కౌన్సిల్ యొక్క 28-12-1969 తేదీ రిజల్యూషన్ నెం. 430 లో-1965 ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ చట్టం యొక్క నిబంధనలకింద ప్రతిపాదించబడిన సవరించబడిన 1968 రూల్సు (అనగా ఓపెను ఆక్షన్ పైడ్ బిల్డింగ్‌కు కాపిటల్ వాల్యూపై ప్రోపర్టీ టాక్సు అసెస్, అద్దె నివసనములకు అద్దె వద్దతిపై, భూములకు కాపిటల్ వాల్యూపై, వ్యవసాయ భూములపై 25% ప్రభుత్వమునకు కట్టు భూమిశిస్తు) క్రింద ఆయాదుకొబడిన ప్రొపర్టీకు ప్రకారము నివసములు మరియు భూములపై సంవత్సరమునకు ప్రోపర్టీ టాక్సు 1-4-1970 నాటినుంచి దిగువ షెడ్యూలు ప్రకారం విధించుటకు ప్రపోజ్ చేయబడినది. ఈ నోటిఫికేషన్ ప్రకటన తేదీ నుంచి 30 రోజులలోగా సలహాలు, అభ్యంతరములు ఏమైనావున్నచో తెలుపుకున్న పరిశీలించబడి ప్రపోజల్ తనవర్కు చేయబడును

టాక్సుయొక్క పేరు	ప్రస్తుతంవున్న రేటు	1-4-1970 నుంచి విధించబడు లెవీ రేటు
ప్రోపర్టీ టాక్సు:		
1. జనరల్ టాక్సు.	5% అర్ధ సంవత్సరమునకు వాంపత్సరిక రెంటల్ వాల్యూ	10% సంవత్సరమునకు పాంపత్సరిక రెంటల్ వాల్యూ
2. స్కావెంజింగ్‌టాక్సు.	4% —దిటో—	6% —దిటో—
3. లైటింగ్‌టాక్సు:	1¾% —దిటో—	4% —దిటో—
4. వాటర్ టాక్సు:	1¾% —దిటో—	3½% —దిటో—
5. డ్రైనేజి టాక్సు.	¼% —దిటో—	½% —దిటో—
(II) ఎడ్యుకేషన్ టాక్సు.	19 1/21% ప్రోపర్టీ టాక్సు	19 1/21% ప్రోపర్టీ టాక్సు
(III) లైబ్రరీసెస్	రు. 0.04 ప్రోపర్టీ టాక్సుయొక్క ప్రతి రూపాయకు	రు 0.04 ప్రోపర్టీ టాక్సు యొక్క ప్రతి రూపాయకు
(IV) సర్వీస్ టాక్సు.	5% 7½% మరియు 10% ప్రోపర్టీ టాక్సు యొక్క యూనిట్ వాల్యూ × III of 1968 of అంధ్ర ప్రదేశ్ యొక్క బిందిన నిబంధనలు నిబంధనలు అయి చో	5% 7½% మరియు 10% ప్రోపర్టీ టాక్సు యొక్క యూనిట్ వాల్యూ × III of 1968 of అంధ్ర ప్రదేశ్ యొక్క బిందిన నిబంధనలు అయి చో
భూమి స్థలములపై 1 ప్రోపర్టీ టాక్సు:		
1. జనరల్ టాక్సు	0.2% అర్ధ సంవత్సరమునకు కాపిటల్ వాల్యూ	0.50% సంవత్సరమునకు కాపిటల్ వాల్యూ
2 స్కావెంజింగ్‌టాక్సు	0.16% —దిటో—	0.12% —దిటో—
3 లైటింగ్ టాక్సు.	0.06% —దిటో—	0.12% —దిటో—
4 వాటర్ టాక్సు:	0.19% —దిటో—	0.36% —దిటో—
5. డ్రైనేజిటాక్సు:	0.06% —దిటో—	0.12% —దిటో—
(II) ఎడ్యుకేషన్ టాక్సు:	19 1/21% ప్రోపర్టీ టాక్సు	19 1/21% ప్రోపర్టీ టాక్సు
(III) లైబ్రరీసెస్	రు 0.04 ప్రోపర్టీ టాక్సుయొక్క ప్రతి రూపాయకు	రు 0.04 ప్రోపర్టీ టాక్సు యొక్క ప్రతి రూపాయకు
వ్యవసాయమునకు ఉపయోగించు భూములపై		
(i) ప్రోపర్టీ టాక్సు.	1¼% అర్ధ సంవత్సరమునకు వాంపత్సరిక వాల్యూల్	4% సంవత్సరమునకు వ్యవసాయ భూమిపై చెలించు లాండ్ రెవిన్యూ
(ii) ఎడ్యుకేషన్ టాక్సు.	19 1/21% అర్ధ సంవత్సరమునకు ప్రోపర్టీ టాక్సు	19 1/21% సంవత్సరమునకు ప్రోపర్టీ టాక్సు
(iii) లైబ్రరీసెస్.	రు 0.04 అర్ధ సంవత్సరమునకు ప్రోపర్టీ టాక్సుకు ప్రతి రూపాయకి	రు 0.04 సంవత్సరమునకు ప్రోపర్టీ టాక్సుకు ప్రతి రూపాయకి

(సం) ఇ రామచంద్రన్,
సెక్రటరీ & ఎక్సిక్యూటివ్ ఆఫీసర్,

వర్గీకృత ప్రకటనలు

నోటీసు

బదిగళ్ళపాడు కొప్పుకుట్లు తెలుపురెడ్డి రామచంద్రరెడ్డిగారు మాకు యివ్వవలసిన బాకీ నిమిత్తం APK 7879 గల (1960 సంవత్సరం మోడలు) లారీ అమ్మను 25-1-70న వాయుంతరం 4 గంటలకు మాచేత బహిరంగంగా వేలం వేయబడునని యిదు నివారణలు తెలుసుకోవగోరువారు మా ఆఫీసు పనిచేయు వేళలలో మా ఆఫీసుకు వచ్చి స్వయముగా తెలుసుకోవలసి నిగా యిందు మూలంగా చెలియజేయుచున్నాము.

భ దాదాపురం అండ్ కంపెనీ
ఫైనాన్సర్స్, విజయవాడ
10-1-1970

ప్రకటన

భటాపు గ్రామ ఎంపాయితి

పరకాల తాలూకా భటాపు గ్రామ పంచాయితీ వారు చెయ్యవలసిన తుమ్మచెట్లు 24-1-70 వ తేదీ శనివారము ఉదయం 12 గంటలకు దినపనిలో ఎంపాయితి ఆఫీసరుగారి సమక్షమున బహిరంగ వేలము వేయబడును. గాన పాటదారులు పాల్గొని వచ్చును. పాట జరిగినదు ఎంపాయితీ కార్యాలయమున్ తెలుసుకొనవచ్చును.

కొడెపాక సుబ్బారావు
15-1-70 సర్పంచ్

అధికార కాంగ్రెసు ఆర్థిక తీర్మానంఅమలుకుచర్యలు

25 నాటికి తమ అభిప్రాయాలను తెలపాలని మంత్రివర్గ సహచరులకు ప్రధాని లేఖ

న్యూఢిల్లీ, జనవరి 15— బొంబాయిలో జరిగిన అధికార కాంగ్రెసు మహాసభ ఆమోదించిన ఆర్థిక తీర్మానంలోని అంశాలను సమర్థంగా అమలుజరపడం విషయంలో తమ తమ అభిప్రాయాలను జనవరి 25 వ తేదీ నాటికి తనకు తెలియజేయవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తన మంత్రివర్గ సహచరులను కోరినట్లు తెలుస్తున్నది

శ్రీమతి ఇందిరా గాంధి మంత్రులకు ఒక పద్నాలుగు పేజీల పత్రం పంపుతూ దేశమూ, ఆర్థిక కార్యక్రమంలోని కొన్ని అంశాలను 1970-71 ల అనుభవ జరపాలనిచెప్పారు. మూడు సభ్యులుగల ఒక సంఘం ఆ కార్యక్రమం అమలుకు గైకొనవలసిన చర్యలను రూపొందించవలసిందిగా తాను ఈవరకే సూచనలను కోరినట్టు తెలిపుతూ తేజారు.

అధికారులు తమ నివేదికను 25 వ తేదీ నాటికి సంపాదించవలసి, అదే సమయానికి మంత్రులు కూడా తమ అభిప్రాయాలను తెలియజేసే అవకాశం ప్రభుత్వం తన విధానాన్ని రూపొందించుకొనగలదని ప్రధాని పేర్కొన్నారు.

బొంబాయి మహాసభలో జనవరి ఇన్నూ రెట్టు జాతీయీకరణ, పేదప్రజలకు ఎక్కువ ఆదాయం అందుబాటులో ఉండేటట్లు వ్యవసాయోత్పత్తుల బోనస్ వాణిజ్యాన్ని ప్రభుత్వం తీసుకొనడం, మిగులు భూమిని భూమి లేనివారికి పంపిణీచేయడం, పట్టణ్యాపారాన్ని పెంపొందించడం వున్నాయి

ఈ కార్యక్రమం అమలుకు సంబంధించిన అంశాలను పరిశీలించడానికి ప్రభుత్వం కార్యదర్శులు గత వారం నుంచి వరుసగా సమావేశమయారు. ఈ కార్యక్రమం కొనాగుతున్నది

21 న తెలంగాణా కాంగ్రెసు లెజిస్లేటర్ల, ఎం. పి. ల సమావేశం

ప్రజాసమితి కార్యదర్శి శ్రీ జి. రాజారామ్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16— తెలంగాణా ప్రజా సమితి భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్ణయించడానికి జనవరి 21 వ తేదీ తెలంగాణా లెజిస్లేటర్ల సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు ప్రజా సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రాజారామ్ (ఎం. ఎల్. ఎ.) గత రాత్రి పత్రికలవారికి చెప్పారు.

తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ పేరుతో ఈ సమావేశానికి 38 మంది శాసన సభ్యులను ఎనిమిది మంది ఎం. ఎల్. సి లను 11 మంది ఎం. పి లను, అయిదుగురు ఎ. ఐ. సి. సి. సభ్యులను ఆహ్వానిస్తున్నట్టు తమకు తెలియజేశారు

కేంద్రంలో ఏర్పాటైన కాంగ్రెసు పార్టీని బలపరచాలా లేదా అన్న విషయాన్ని ఈ సమావేశంలో నిర్ణయించడమవుతుందని ఆయన చెప్పారు

పార్లమెంటు సభ్యులు తెలంగాణా కాంగ్రెసు సభ్యులా ఎవరికంటే కూడ్చుకొనే అవకాశం లేకపోలేదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

ఉస్మానియా సెనేట్‌కు ఒక అంధుని పోటీ

హైదరాబాద్ జనవరి 16— ఆంధ్రదేశ్ చరిత్రలో మొదటిసారిగా ఒక అంధుడు పట్టభద్రుడయిన ఉస్మానియా సెనేట్‌కు జరిగే ఎన్నికలో పోటీ చేస్తున్నాడు. ఈయన పేరు శ్రీ కె. సత్యనారాయణ

ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన అంధులైన పోస్టు గ్రాడ్యుయేట్ గత పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ ఆర్. లింగన్ అధ్యక్షతన సమావేశమై శ్రీ సత్యనారాయణకు తమ పూర్తి సహాయ సహకారాలను అందించడానికి నిర్ణయించారు.

యూనివర్సిటీ ప్రాంతంలోని ప్రతి రిజిస్టర్ గ్రాడ్యుయేట్ కూడా తమ మొదటి ఓటును శ్రీ సత్యనారాయణకు ఇవ్వాలని సమావేశంలో విజ్ఞప్తి చేశారు

కరాచీకి తిరిగి అమెరికా ఆయుధాల సరఫరా

భారత దేశ ప్రయోజనాలకు విరుద్ధమని విదేశాంగ శాఖ ప్రతినిధి విమర్శ

న్యూఢిల్లీ జనవరి 16—

పాకిస్తాన్‌కు అమెరికా ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని ఆయుధాలను సరఫరా చేయడం ఇండియా ప్రయోజనాలకు విరుద్ధమని, అంతేకాకుండా ఈ ప్రాంతంలో శాంతి సుస్థిరతలకు కూడా భంగకరమని విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి నేడిక్కడ చెప్పారు

